సాహితీస్రవంతి

సమకాలీన సమగ్ర జీవితం అంటే ఏమిటి?

నేను సాహిత్యంలో అడుగుపెట్టి నప్పటినుండీ వింటున్నాను - తెనుగులో మంచినవలలేదూ అని. ఇప్పటివరకూ వింటున్నాను మంచి నవల వచ్చిందిగాని మంచి నవలా రచయిత రాలేదు అని కూడా కొందరంటున్నారు. శీర్షిక పేరూ ఎత్తుకడ వేరూ అయి వామగింతలో ఇదేర్యాణానికి అందరూ వస్తున్నారు

ఈ 'సాహితీ స్రవంతి'లో తిరిగి ఆదే దుర్భలేవదియ్యడంతో నాలో బయలు దేరిన అనేక ప్రశ్నలు విజ్ఞులముందు వుంచాలని అనిపించింది. రమణారెడ్డి గారి వ్యాసం చదివాక ఇది మరింత తొందరచేసింది. నవలకు మంచి, చెడ్డలనే మాటలు కాక 'సమకాలిక జీవన వైవిధ్యాన్ని సమగ్రంగా చిత్రించిన నవల రాలేదు' అని ఆయన అన్నారు ఒకవేళ నేనూ అదే అభిప్రాయంలో వుంటే దాన్ని గాని దాన్ని నిర్వచించమన్న ప్రశ్న నాలోబయలుదేరేవరికి ఇది వ్రాయవలసి వచ్చింది

తెలుగులో నొప్పనవలు అంటే, సమకాలిక జీవనవైవిధ్యాన్ని సమగ్రంగా చిత్రించిన నవలరాలేదు - అని సాహితీ విజ్ఞులందరి ఏకగ్రీవాభిప్రాయంగా కనిపిస్తోంది అవును రాలేదు అని ఒప్పుకుందాం అయితే, సమకాలిక జీవన వైవిధ్యాన్ని సమగ్రంగా చిత్రించడమంటే ఏమిటి? అటువంటి రచన ఎలావుంటుంది? ఇప్పుడు మంచి నవలని ఒప్పుకుంటున్న ఒకటో రెండో వున్నాయికదా, వాటిలోని మంచి ఏమిటి? ఈ సమకాలీన సమగ్ర జీవితం అందులో ఎంతమాత్రం చిత్రించబడింది? అన్న విషయం పరిశీలించి రావలసిన వుత్తరనవలను లీలగానన్నా మూపించవలసిన బాధ్యత విమర్శకుల మీద వుందని నాకనిపిస్తోంది

రామమోహనరావుగారన్నట్లు 'మంచి' 'ఉత్తమ' అనే పదాలకు కొలబద్దలు వుండడం పొరపాటే కావచ్చు దేశకాల పరిస్థితులలో ఆ యా పదాల నిర్వచనాలు మారిపోతూంటాయి కాని 'సమకాలిక జీవన వైవిధ్యాన్ని సమగ్రంగా చిత్రించడం' అన్న వాక్యంలో, 'సమకాలిక'- అన్నది ఆయా దేశకాల పరిస్థితులకు వర్తిస్తుంది కాబట్టి దీన్ని నిర్వచించబూనడంలో పొరపాటేమీలేదు

పోతే 'సమకాలిక జీవనవైవిధ్యాన్ని సమగ్రంగా చిత్రించడం' అన్న వాక్యంలో 'సమకాలిక' జీవితాన్ని చిత్రించారు అనుకుంటే 'సమగ్రంగా చిత్రించడం' అన్నది కాకు తెలియడం లేదు 'అనుభవైక నిత్య జీవితంలోని వైవిధ్యంతా ఎందుకు చిత్రించలేకపోతున్నారు?' అన్నది రచన ప్రారంభించిన ప్రతివాడికీ ఎప్పుడో ఒప్పుడు ఎదురయే ప్రశ్న అని మాత్రమే తెలుసు

నిత్యజీవితంలోని పాతలనూ సమస్యలనూ, పరిస్థితులనూ తీసుకు వేరచన చేసున్నా ఒక పరిధిలోనే రచయిత వ్రాయాలి, వ్రాస్తున్నాడు ఒక స్వభావం జీవితంలో ఎదుర్కొనే సమస్యలు లేదా ఒక సమస్యను కొన్ని రకాల స్వభావాలు ఎదుర్కొనే పరిస్థితి లేదా కొన్ని స్వభావాలు కొన్ని సమస్యలను పరిష్కరించుకొనే పద్ధతి ఎత్తుకున్న ఆ స్వభావాన్ని ఆ సమస్యనూ పోషించుకుంటూ వచ్చి పరిష్కరించకపోతే ఇటు విమర్శకులు,అటు పాఠకులు అసంతృప్తికలిగేటట్లు రచయితే ఆ పరిధిని దాటి రచయిత చిత్రించదలుచుకుంటే సమస్యకు పటుత్వంలేదనీ,పాత్రలు బలంగా చిత్రింపబడలేదనీ విమర్శలు రావడం కూడా కద్దు జీవితంలోని అనేక కోణాలలోనూ ఒక రచనలో ఒక కోణాన్నే రచయిత మూపించగలడు అన్ని కోణాలనూ ఒకే రచనలో చిత్రించడం సాధ్యపడదు అని కూడా కొంతమంది అంటారు.

ఆ బలహీనత అలా వుండగా ఈ సమగ్రత అన్నదేమిటి? జీవితంలోని అన్ని కోణాలనూ అంత వైవిధ్యాన్నీ చిత్రించగలగడమే సమగ్రతా? అయితే ఆ సమగ్రతా, ఆ వైవిధ్యం ఎలా ఉంటుంది? ఎలా ఉండాలి?

ఒక మనిషి పుట్టినప్పటినుండీ ఆలోచన, అనుభవం ప్రారంభమయినప్పటి నుండీ మరణం వరకూ అతడు ఎదుర్కొన్న సమస్యలనూ, చూచిన మనుష్యులనూ వాటివల్ల అతనిలో వుత్పన్నమయే ఆలోచనలనూ అందువల్ల అతను పొందుతున్న బుద్ధి పరిణతినీ వగైరా వగైరాలనీ చిత్రించుకుంటూ పోతే అది సమగ్ర జీవిత చిత్రణ అవుతుందా? పోనీ ఒక వ్యక్తి సమగ్ర జీవిత చిత్రణ అవుతుందా? అదే గనక అయితే జీవిత చరిత్రలన్నీ సమకాలీన సమగ్ర జీవితాన్ని చిత్రించే నవలలే అయివుండాలి కదా

పోతే, ఒక సమస్యను తీసుకొని అనేక రకాల స్వభావాలుగల మనుషులు దాన్ని ఎదుర్కొనే పద్ధతి, దాన్ని వాడుకొనే విధానం, అందువల్ల వచ్చే ఫలితమూ మొదలైనవి చిత్రిస్తే అది ఒక సమస్యయొక్క సమగ్ర స్వరూప చిత్రణ అవుతుందా? అయితే, పెళ్ళు, ప్రేమ, పెళ్ళి - అనే సమస్యమీద వచ్చిన తెలుగు నవలా సాహిత్యంలో ఏదో ఒకటైనా గొప్ప నవల అయివుండాలి చారిత్రకంగా, పౌరాణికంగా సామాజికంగా వైతి

శ్రీమతి పి. సరళాదేవి

కంగా ధారావికంగా తర్కించి చర్చించగలిగిన అనేక నవలలు పై సమస్యమీద వచ్చాయి

రమణారెడ్డిగారన్నట్లు-"ఆ హరి నిద్రాభాయ మైమనాలతో కూడిన మానవ జీవిత సర్వస్వాన్నీ,ఒడ్డోలిక మొనలుంచి వాడాలేదనిపిస్తుంది గాచిత్రాన్ని జ్వాలిక వరకు, కథా వ్యక్తుల బహిరంతర ప్రవృత్తులను సూక్ష్మాతి సూక్ష్మంగా విశేషించడం, జీవన వ్యాపారులైన ఆటపాటలను, సుఖదుఃఖాలనూ కన్నిండడం, కథా వ్యక్తుల భావనలనూ, ఆలోచనలనూ, చర్యలనూ, దర్శనలనూ ఇరుద్వడం, కథనూ ఉపకథనూ విశ్వరూపయంగా నడపడం" ఇవన్నీ చేస్తే సమగ్రమైన జీవన చిత్రణ అవుతుందా? ఏ కొంతో చేసినా కూడా అవుతుందా?

ఒక కూటమిని అంటే ఒక గ్రామం అనుకుందాం. లేక ఉమ్మడి కుటుంబం కావచ్చు లేక ఇంకొక రకమైన సమూహం కావచ్చు అదివున్న పరిస్థితిని మారవలసిన అవసరతను అందువల్ల ఆ కూటమిలో వచ్చిన సంఘర్షణను మొదలైన వాటిని అందులోని కొందరి వ్యక్తుల స్వరూప స్వభావాలను చిత్రిస్తూవస్తే అది సమగ్ర చిత్రణం అవుతుందా?

ఒక వ్యక్తి జీవితం లేక కొందరి వ్యక్తుల జీవితం కాక అనేక వ్యక్తుల జీవితాలలోని ఏకత్వాంశను సాధించి వ్రాసే, ఆదే సమగ్ర జీవిత చిత్రణం అవుతుందా? అయితే, ఈ ఏకత్వాంశ అన్నది ఎలా వుంటుంది? ఎలా వుండాలి? అది సాధ్యమవుతుందా?

ఏది సమగ్ర జీవిత చిత్రణం? పురాణాలకూ ప్రబంధాలకూ వుద్దేశించిది పక్కాలూ అవుదళ వర్ణనలూ వున్నట్టే ఈ సమగ్ర జీవిత చిత్రణకు కూడా ఏదైనా వున్నాయా? సంప్రదాయం, సమాజం, అభిరుచి వృత్తి వివాహం, కుటుంబం, మేనా, హృదయం, ధర్మం, డ్యూటీ ఇంకా అనేకం వున్న జీవితములో ఒకే విషయంపై ఒక్కొక్కరి అభిరుచి, ఆలోచన, అనుభూతి ఒక్కొక్కరకంగా వున్నప్పుడు ఏ అంతా కలసి సమగ్ర జీవితం? 'సమగ్ర జీవిత చిత్రణం' అన్న విషయానికి వివరణ కూడా ఒక్కొక్కరిది ఒక్కొక్కరకంగా వుంటుందా? మా ఊరున్న ప్రతి దళలోనూ సమకాలీన సమగ్ర జీవితపు నవల ఏదళ కాదళ వేరయిపోతూంటుందా?

ఒక చిన్న సమస్యను చిత్రించడానికి పాఠకుణ్ణి వొప్పించేటట్టూ, విమర్శకుణ్ణి మెప్పించేటట్టూ, తను సంతృప్తి పడేటట్టూ చిత్రించడానికి ఎంతో శ్రమ భౌతికంగా (ఎన్నో వందల పేజీలూ) మానసికంగా పడవలసి వస్తోందికదా సమకాలిక జీవన సమగ్ర స్వరూపం చిత్రింపబడిన నవల చాలబరువు వుండవచ్చా, ఈ సమగ్ర చిత్రణం అన్నది కథనంలో వుందా, కథనుడిలో వుందా?

'సమకాలిక జీవన వైవిధ్యగాంభీర్య సంపన్నతలకు కొనసీడ నువా సమగ్రంగా కల్పించదగిలిన మేటి నవల'- రాళ్లపల్లి రమణారెడ్డి గారు. బిలేశ్ లలయిన ఇద్దరు రచయితల తొలి నవలలో ఏ అంశం ఆధారంగా ఆయన ఆశించాయి? వారి మలి నవలలో నిటిలోలేని ఏ సమగ్రతను ఆశించాయి?

పతి విషయాన్నీ సూక్ష్మంగా విడగొట్టి చూడగలిగిన కుటుంబరావుగారు ఈ సాహితీ ప్రవంతి లో యిద్దరు మార్గదర్శకులు అనుకుంటే వారి నవలలు వ్రాసినట్టుగా వ్రాశారు. అందులో బాబోటివారు ఆ నవలకు తెలిసిన వైనాలు అర్థం చేసుకోవడం కనుమే అవుతుంది. అయితే ఈ విషయం అయినా, అడిగితే ఒకవాడు సమగ్ర జీవిత చిత్రణం వున్న నవల ఒకటైతే రెండోవాడు ఇంకొకటి సమగ్ర జీవిత చిత్రణం వున్న నవలగా పేరుపొందింది మూడోవాడు మరొకటి దానికి సమగ్ర జీవితచిత్రణం వున్న నవలగా బ్రహ్మరథం పట్టారు అంటూ చెప్పుకుంటూ పోతాడు

రామమోహనరావుగారి అడిగితే ఫలాని నవలలో ఫలానిదివుంది ఆ నవలలో అదివుంది ఈ నవలలో ఇది వుంది ...అంటూ చెప్పుకుంటూ పోతాడు

పాఠకుడు ఆదరించడానికి కాక రచయిత చెప్పుకోడానికి కరిసంతృప్తిపడడానికి సమకాలీన సమగ్ర జీవిత చిత్రణం అంటే ఏమిటో అంతవివరణ ఇవ్వవలసి వుంటుందేమో!

అనంతమైన ఈ జీవన ప్రవంతిలో ఎక్కడినుండి ఎక్కడివరకూ గోడలు కట్టి -ఇదే సమగ్రం అని చెప్పగలం? ఏ పాత్ర చిత్రణకు ఆ పాత్ర చిత్రణే, ఏసమస్య చిత్రణకు ఆసమస్య చిత్రణే, ఏ విషయానికి ఆవిషయమే సమగ్రంగా చిత్రించవచ్చు అందుచేత సమకాలీనసమగ్రజీవితంచిత్రించినవనల తెలుగులోలేదు అని చెప్పలేము ని ఎత్తుంది ఈ కారణంవల్ల 'సమగ్ర జీవిత చిత్రణం' అన్నది మాత్రమే ఉత్తమ నవలానిర్ణయానికి కొలబద్ద కాకూడదేమోననికూడా అనిపిస్తుంది

చిన్న నవల

—శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

క్రథా సాహిత్య విభాగాలలో చిన్న నవలకు (లేక నవలికకు) ఉండే ప్రాముఖ్యాన్ని రచయితలుగాని, పాఠకులుగాని తగినంతగా గుర్తించుతున్నట్టు కనబడదు విమర్శకులైనా నవలలకు నవలికలకు పెద్దతేడా పాటిస్తున్నట్టు కనపడదు కాని అలాటి తేడా లేకపోలేదు

చిన్నకథలూ, నవలలూ గల తేడా సర్వత్రా గుర్తించబడుతూనే ఉంది. చిన్నకథలో ఒకే ఒక జీవిత ఘటన చిత్రింపబడుతుంది పాత్ర చిత్రణ ఉంటుందిగాని అదికూడా ఒక్క ఘటనకే పరిమితమై ఉంటుంది చిన్నకథను స్నాప్ షాట్ ఫొటోతో పోల్చాయి అందులో జీవితం తాలూకు కదలికలు కనబడవు పాత్రల మనస్థత్వాలలో పరిణామాలుండవు ఒకటి రెండు సన్నివేశాలూ, పాత్రల మనస్తులలో కలిగే చైతన్యమూ ఉన్నప్పటికీ అవి పైనచెప్పిన ప్రధాన ఘటనను ఆశ్రయించే ఉంటాయి ఆ ఘటనయొక్క ప్రభావం పాత్రలచిత్తవృత్తిపై ఏవిధంగా ఉండేదీ చిత్రితమవుతుంది ప్రధాన పాత్ర ఆశ్చర్యంతో అలాగే చూస్తూ ఉండిపోవటంతోనో, ప్రియురాలు ప్రయాణి ఒడిలోకి వరిగిపోవటంతోనో కథ అంతమైపోతుంది

నవలలో కదిలే జీవితం ప్రతిబింబమవుతుంది. దీన్ని సీరియా చిత్రంతో పోలుస్తాయి నవలలో అనేక పన్నులేశాలూ, అనేక సంఘటనలూ ఉంటాయి పాత్రల చిత్తవృత్తులే గాక వాటిలో కలిగే మార్పులూ, పాత్రలపై సంఘటనల ప్రభావంతో బాటు సంఘటనలకు పాత్రలు వహించే బాధ్యతకూడా స్పష్టంగా చిత్రితమవుతాయి జీవితం తాలూకు 'వాతావరణం' కూడా నవలలో ఉంటుంది మానుల ఆశయాలూ, ఆశలు సిద్ధి వాయి దేవకృషి, ఆకృషికి ఏర్పడే అవాంతరాలూ, జీవిత సంఘర్షణా నవలలో విపులంగా చిత్రిందటానికి గిలున్నది.

ఆ కారణంచేతనే ఎన్నో కథలు చదివినప్పటికీ తెలియని జీవిత విశేషాలు ఒక్క నవలలో తెలుస్తాయి ఒక కాలానికి చెందిన నవలన్నీ ఇదికేస్తే ఆ కాలపు సామాజిక చరిత్ర చాలవరకు తెలిసిపోతుంది ఈ చరిత్ర ఏ ఒక్క నవలలోనూ సమగ్రంగా ఉండటానికి వీల్లేదు ఎందుచేతనంటే, నవలా కాదు తనకు పరిచయం అయిన వాతావరణాన్ని, జీవితాన్ని, పాత్రలనూ మాత్రమే స్పృశించగలదు ఉదాహరణకు నా "పదుత్ర" అన్న నవలలో డిప్రెషనుకు ముందు పడిదిన ఇరవై సంవత్సరాల పాంఘిక వాతావరణాన్ని చిత్రించడ యత్నించాను అదేకాలాన్ని తీసుకుని మరి ఇరవై నుంది ఇరవై నవలలు రాయవచ్చు అదేవిధంగా నా "గడ్డురోజులు" డిప్రెషన్ కాలానికి సంబంధించిన నవలం ఆ గడ్డురోజులను గురించి ఎన్ని నవలలైనా రాయవచ్చు

సాంఘిక నవలల్లోగే చారిత్రక నవలలూనూ చారిత్రక నవలల్లో గత కాలపు వాతావరణమూ, జీవితమూ, ఆనాటి వ్యవహారాలూ, వ్యక్తులూ, పురుషత్వం పొందుతాయి చరిత్రకి ప్రాణం వస్తుంది ఇటీవలి కాలంలో అడవి బాపిరాజుగారూ, శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారూ, ఇప్పుడు నోరి నరసింహశాస్త్రిగారూ చారిత్రక నవలలు రచించడటం జరిగింది, జరుగుతున్నది

చిన్న కథలూ, నవలలూ గల ఈ తేడాలు మనసులో ఉంచుకుని చిన్న నవలలు పరిశీలించవలసి ఉంటుంది చిన్న కథను పెంచినా నవలకు కుంచించినా చిన్న నవల అవుతుందన్న భావం ఎక్కడైనా ఉంటే అది సరియైన భావంకాదు ఇలాంటి అపోహలకలగటానికి కొన్ని కారణాలు లేకపోలేదు శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారు "వడ్లగింజలు" కథను మొదట చిన్న కథగా రాసి తరవాత అదే కథను చిన్న నవలరూపంలో మళ్ళీ రచించారు. కాని రెండిటి స్వభావమూ ఒకటికాదు చిన్న నవలలోకి జమీందారి సంస్కృతీ ఆనాటి వాతావరణమూ, ఆచార వ్యవహారాలూ దక్కగా దిగినట్టయితే వాటి చిన్న కథ మనని తీసుకుపోతేలే వాతావరణంలో చిన్న నవల తీసుకుపోగలిగింది ఇదికథ పెద్ద నవలఅయి ఉండునా అంటే అది సాధ్యంకాదు ఎందుచేతనంటే ఈ చిన్న నవలలో కూడా ప్రధాన ఘటన ఒకటే

ఇదే నవలకూ, చిన నవలకూ ఉండే ముఖ్యమైన తేడా అని నా అభిప్రాయం చిన్న నవలలో ప్రధాన సంఘటన ఒకటే వున్నప్పటికీ, ఆ సంఘటనకు కారణభూతాలైన పాత్రల చిత్తవృత్తులూ, వాటిమధ్యనూ ఉండిన వాతావరణాలకి తగినంత ప్రాముఖ్యం ఉంటుందనిపించినప్పుడు చిన్న కథ రాయడంకంటె చిన్న నవల రాయటం మంచిది పాత్రలపైన సంఘటనల ప్రభావంకన్న సంఘటనలపై పాత్రలప్రభావం హెచ్చుగా ఉన్నట్టు చిత్రిందటానికైనా చిన్న నవల బాగా ఉపకరిస్తుంది

పైన చెప్పిన "వడ్లగింజలు" కథే తీసుకుందాం ఒక రాజుగారు ఒక పద రంగపు ఆటగాడితో పందెంవేసి ఆడి ఓడిపోతాడు పందెం ప్రకారం పద రంగపు బల్లమీది గళ్లన్నిటికీ రెట్టింపు వడ్లగింజలిస్తూ రావలసి వచ్చేసరికి రాజుగారికి తన ఓటమి ఎంతటిదో అర్థమవుతుంది ఈ కథ చిన్న కథగా రాస్తే రాజు ప్రధానపాత్ర అవుతాడు ఓటమియొక్క ప్రభావం అతన్ని ఏంచేసిందో మనకు తెలుస్తుంది కాని చిన్న నవలలో శంకరప్ప ప్రధానపాత్ర అతను పని బెట్టుకుని ఈ సంఘటనకు బీజం వేస్తాడు

మనిషి శరీరతత్వంపైనఅనుక్షణమూ వాతావరణంలోని మామూల ప్రభావం ఉంటున్న విధంగా మనిషియొక్క మనస్తత్వంమీద సాంఘిక వాతావరణంయొక్క ప్రభావం ఉంటూనే ఉంటుంది ఇది బహు సూక్ష్మమైనది కాలప్రవాహం ఈ వాతావరణాన్ని మార్చేస్తూ ఉంటుంది మనుష్యుల జీవితాలలో ఈ వాతావరణం నిర్వహించే పాత్రకు ఎంతైనా ప్రాముఖ్యం ఉన్నది

అయితే ఈ వాతావరణం చిన్నకథలలో దాదాపు ప్రతిబింబించదగు అందుచేత రెండు మూడు దశాబ్దాల క్రితం రచించిన కథను ఈ నాడు దనుపుతూంటే అదిమనుషుల్లోని 'స్పృశించ' లేవు అంతకన్న పాతనవలలే అయినప్పటికీ అవి చదువుతూంటే మనం ఆ వాతావరణంలో వెళ్ళిపోయి ఆయా పాత్రలచిత్త వృత్తులకూ, వాటికి కలిగే ప్రేరణలకూ సాక్షిభూతితో చదివి ఆనందించగలుగుతాం ఇలాటి సౌకర్యం చిన్న నవలలో కూడా ఉంటుంది

"రీడర్స్ డైజెస్టు" లాటి పత్రికలో నవలలను సంగ్రహపరిచి పచురిస్తారు అంతమాత్రంచేత అవి చిన్ననవలలైపోవు నవలకుగాని, చిన్న నవలకుగాని ప్రమాణం ప్రధానంకాదు - విషయ విశ్లేషణా, రచనావిధానమూ ముఖ్యం అంతమాత్రాన రెండు పేజీలలో నవల రాయవచ్చునని, నూరు సంవత్సరాల కథను చిన్న నవలగా రాయవచ్చునని కాదు

చిన్న కథల్లోగానీ చిన్న నవలలో కాలప్రమాణం పరిమితంగా ఉండటం వుంటుందని నా విశ్వాసం జీవితాన్ని విపరంగా చిత్రించే అవకాశం చిన్న నవలలో అవకాశపుండదు కాని సాంఘిక వాతావరణాన్ని చిత్రించే అవకాశం బాగా ఉంటుంది పాత్రలను ఈ వాతావరణం ఎంతకాలమైనా పరిణామగా ఉండుకుంటే చిన్నకథల్లోగాని చిన్న నవలలో పాతబడిపోవు కథలోని సంఘటనలకు పాత్రల బాధ్యత ఏపాటి ఉన్నదీ, పాత్రల చిత్తవృత్తులకు ప్రేరకాలేవైనదీ, ఆయా పరిస్థితులలో ఆయా పాత్రలు చేసిన తప్పులేవో ఒప్పులేవో పాఠకుడికి స్పష్టంగా తెలుస్తూ ఉంటుంది చిన్న నవలల్లో సాంఘిక చరిత్ర చెప్పుకోదగినంతగా ప్రతిబింబించకపోవచ్చుగాక కాని అది జీవితం తాలూకు డాక్యుమెంటరీ చిత్రాల్లాగా ఉండిపోతాయి. వాటి గల ఈ ప్రాముఖ్యాన్ని రచయితలూ, పాఠకులూ, విమర్శకులూ గ్రహించాలి

మొహాసా అనే ఒక అతిచిన్న నవలరాసినట్టు జ్ఞాపకం అందులో ఒక మనిషి జీవితమంతా చిత్రించాడు చిన్నదే అయినప్పటికీ అది నవలే టాల్ స్టాయి మొదలయిన రచయితలు అనేక చిన్న నవలలు రచించారు ఇవేకాక ఒక తెలుగుచిత్రలో ఒక కథ చదివాను, అది తల్లి పుట్టుతో ప్రారంభమై కూతురు పెళ్ళితో అంతమవుతుంది న్యాయంగా యిది నవలగా రచించి ఉండవలసింది ఒక పాత్ర యొక్క జీవితంలో అనేక దశలూ, ఆ పాత్రయొక్క మనస్థితిలో ఎన్నో పరిణామాలూ చిత్రించదలచినప్పుడు దాన్ని నవలగానే రాయడం మంచిది తేనె రచించిన "ఆడజన్మ" అంటే పెద్దదికాదు తేనె రచించిన ఇతర చిన్ననవలల ప్రమాణంలోనే ఉన్నది అయినా అది నవల నా 'నవతిత్వ' నవలకాదు - పెద్దకథ మాత్రమే

పెద్దకథలూ, చిన్న నవలలూ తేడా చెప్పడం కొంచెం కష్టం తేనె రచించిన "లేచిపోయిన మనిషి" పెద్దకథ కాదు, చిన్న నవల తేనె ముందే చెప్పినట్టు, ఈ తేడాలు కథాంశాన్ని బట్టీ రచనా విధానాన్ని బట్టీ నిర్ణయించాలి

శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రిగారి ప్రశస్తమైన కథలు చదివినవారు ఒక్క విషయం గమనించి ఉంటారు. వారిలో చాలా భాగం చిన్న నవలలుగా రాయడానికి అనువైనవి చిన్న కథలుగా చూస్తే వాటిలో శిల్ప సౌష్టవం తక్కువ కాని కుదించిన చిన్న కథలుగా చూస్తే పాత్రల వాతావరణం చిత్రించటంలో ఆయనకుగల అసమాన ప్రజ్ఞ వ్యక్తమవుతుంది ఆయన వాటిని చిన్న నవలలుగా రాసి ఉండవలసిందని నాకు అనిపిస్తుంది

చిన్న నవలలు రాయటంలో నా అనుభవాన్ని పాఠకుల అనుమతితో కొద్దిగా చెప్పుకోవాలి అనేక పర్యాయాలు నేను నవలగా రాయవలసుకున్న కథను చిన్న నవలగా రాయటం జరిగింది దానికి కారణం నా కథలో సామాజిక జీవితాన్ని విపులంగా ప్రతిబింబించే అవకాశంలేదని తోచటమే

ఒక సందర్భంలో నేను చిన్న నవలగా రాయవలసుకున్న కథలో అనేక సంవత్సరాలమీద జరిగిన సంఘటనలు చిత్రించవలసివచ్చింది ఆ సంఘటనలను మొదటనుంచి చివరదాకా జరిగిన క్రమంలో చెప్పుకుపోతే నవలే రాయాలి అలా రాసి రచనకు పటుత్వం చేహార్చే దక్షత నాలో లేదని స్పష్టమయింది అందుచేత రచనను దాదాపు చివరకాలానికి ఎత్తుకొని గడచిన సంఘటనలను సినిమా పరిభాషలో ఫ్లాష్ బాక్ అంటారే ఆ పద్ధతిలో, పరస్పర సంబంధం అర్థే వాటిమధ్య ఉండకుండా చిన్న నవల రాశాను. ఇందువల్ల పాఠకులకు ఆరచన బాగా నచ్చిందని చెప్పలేకపోగాని, నాకుమాత్రం తృప్తికలిగింది నవలగా రాసిఉంటే అది పాఠకులను తప్పక మరింత విసిగించి ఉండేదనే విషయంలో నాకెలాటి సందేహమూ లేదు

తెలుగులో కథలు పుస్తకాలంగానే ఉండుతున్నాయిగాని అవి క్షణికమైన తాత్కాలికమైన ఆనందాన్ని చేహార్చేవి తెలుగు సాహిత్యం పుష్కలంగా ఉండాలంటే నవలలూ, చిన్న నవలలూ రావాలి చిన్న కథలు రాసేవారు తాము తీసుకునే ఇతివృత్తాన్ని మరీ హ్రస్వదృష్టితో చూస్తారు నవలలు రాసేవారు తమ యితివృత్తాన్ని కొన్ని ఘట్టాలకింద విభజించి దేనికదిగా వివరించుకుంటూ పోతారు చిన్న నవల రాయదలచినవాడు తాను రాయదలచుకున్నదంతా ఒకే పరిధిలో సమగ్రంగా ఆలోచిస్తాడు కాని దాన్ని లోతుగా పరిశీలించి, ఎక్కువ శ్రద్ధతో ఆలోచించి, శిల్పాన్ని నిర్లక్ష్యం చెయ్యకుండా దక్కగా అమర్చుకోడు చిన్న నవలలో చిన్న కథలో ఉండే శిల్పమూ, నవలలో ఉండే విస్తృతీ కలిసివస్తాయి ఇదే ఈ సాహిత్య ప్రక్రియలోని విశిష్టత

చిన్న నవలలు ధారావాహికంగా పత్రికలలో ప్రచురింపబడినప్పటికీ కొద్ది సంచికలలో ముగుస్తాయి కొనసాగవచ్చేవరకి మొదలు మరచిపోయే ప్రమాదం పాఠకుడికి ఉండదు ఇటీవల సాహిత్య స్వరూపంపైన పత్రికల ప్రభావం విశేషంగా ఉంటున్నదని కనక మన రచయితలు చిన్న నవలలను విరివిగా రచించి, సాహిత్యంలో విప్లవాయిగా ఉండదగిన రచనలను సృష్టిస్తారని ఆశించదగ్గ పత్రికలు కూడా చిన్న నవలలను ప్రోత్సహించటం ఎంతైనా అవసరం

(ఆంధ్రప్రదేశ్ నుండి)

శోధన

శ్రీ రాచకొండ శ్రీహరి

ఎగసిపోతున్న
భావాక్షరాన్ని
ముద్రిస్తున్నా -
నిద్రాఫలకంపైన
భద్రపరచాలి
మునిగిపోతున్న
భావికావ్యాన్ని
పొడిగిస్తున్నా -
జీవన రహస్యాల్ని
తరచి తరచి
అభ్యసించాలని
నినదిస్తున్న
వినోద వీణాతంత్రుల్ని
బిగిస్తున్నా -
పుటుక్కున తెగిన
కటుస్వరాలు
మ్రోయాలని
నిగిడిస్తున్న
నిరుపేదలు
మూల్గుల పొరల్లో
ఇరుకొన్న
ప్రళయధ్వానాల
విలువెంతో
పరిశోధిస్తున్నా-
మరో సృష్టిని
వుంచాలని
విషత మనస్సుల
బుసలు గొడుతున్న
నిశాంతస్సుల్లో
తలదాచిన
కళాకోషస్సుల్ని
గాలిస్తున్నా -
సుప్త మనస్సుల్లో
సుధాకళికలు
మధురించాలని

గ్రంథ సమీక్ష

నవ్వితే నవ్వండి

(చమత్కారపు సంభాషణలు)
సంకలనం: శ్రీ మూళ్ళపూడి
వెల రు 1-65
ప్రచురణ నవోదయ విజయవాడ-2

స్వాతంత్ర్యంలో వాడుకలోవున్నవి, అన్య రాష్ట్రాలవీ, స్వదేశీ విదేశీ అన్నివి కలిపి మొత్తం 333 'జోక్స్'ను, ఓడలను హాస్య చిత్రాలను (కార్టూన్లు) యీ గ్రంథంలో శ్రీ రమణ సంకలనం చేశారు.

దక్షిణాది భాషా పుస్తక ప్రచురణ సంస్థవారి సహకారంతో ప్రచురించిన పుస్తకం ఇది

* * *

మణి మంజీరాలు

(పది కథల సంపుటి)
సంకలనం శ్రీ కె.ఆర్.కె. మోహన్
ప్రచురణ శ్రీముఖ పబ్లికేషన్స్

లలితకళా ఎకాడమీ ద్వితీయ కళా ప్రదర్శనం

ఆంధ్ర సారస్వత పరిషత్ప్రాంగణంలోని సభా మండపంలో ఆంధ్రప్రదేశ్ లలితకళా ఎకాడమీ ద్వితీయ కళాప్రదర్శనం మార్చి 29 న ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ నగేశ్ గారిచే ప్రారంభోత్సవం గావింపబడింది పదిమంది చిత్రకారులకు ప్రతివారికీ రూ 300 చొప్పున బహుమతులు, ప్రదర్శనంలో మేటి చిత్రంగా పెన్నుకొన్న చిత్రకారునికి అదనంగా ఒక బంగారు పతకం ఒసంగబడింది. ప్రదర్శన ప్రారంభోత్సవానికి కళాభిమానులు కళాకారులు పలువురు విచ్చేశారు ఈప్రదర్శనం ఈ నెల10వ తేదీ వరకు ఉంచబడింది. విజయవంతంగా ముగిసింది

శ్రీ ఏ.ఎస్. రామన్, (ఇలస్ట్రేటెడ్ వీక్లీ ఆఫ్ ఇండియా సంపాదకులు) శ్రీ ఎం ఆర్ అచరేకర్ (కళా దర్శకులు బొంబాయి) ప్రభుత్వ లలిత కళల కళాశాలాధ్యాయులు శ్రీ విద్యాభూషణ్ గారలు న్యాయనిర్ణేతలుగా వుండి ప్రదర్శనానికి

శ్రీ కె వై. గిరి

పంపిన 99 మంది కళాకారుల 294 కళాఖండములు నుండి 47 మంది కళాకారుల 75 కళాఖండములుమాత్రమే ప్రదర్శన యోగ్యములుగా ఎన్నుకొని, వానినుండి పదిబహుమతులు పొందినవి

పిల్లలు (బహుమతినందిన చిత్రం)

—శ్రీ వి హనుమంతరావు

భాజ్జలిపేట, మచిలీపట్నం-1.
వెల: రు 2 50

ఆంధ్రదేశం నలుమూలల సుదూర రాష్ట్రేతర ప్రాంతాలలోను వివిధ వృత్తుల్లో, వ్యాపారాలలో వున్న 10 మంది తెలుగు రచయితల్ని ఒక సహకార ప్రాతిపదికపైన తెచ్చి, వారు వ్రాసిన పది కథల్ని కథల్ని శ్రీ మోహన్ గారు సంకలనం చేసి యీ పుస్తకం ప్రకటించారు.

ఇందుమిందు కథలన్నీ బాగున్నవి. వుత్తేజకలిగించే మానవతావాదాన్ని ప్రబోధించే కథలవే యెంచుకున్నారు.

పుస్తకం పుట్టుగోని విషయంలో బాటు ముఖచిత్రం, ముద్రణా అన్నీ హంగులు బాగానే అమిరాయి ప్రచురణ ఆహ్లాదకరంగా వుంది.

స్వయంగా రచయిత, సంకలనకర్త శ్రీ మోహన్ గారి యీ సహకారకృషి సఫలం గావాలని ఆశిద్దాం

— తు ల

పండుగ సంబరం (బహుమతిపొందిన చిత్రం)

—శ్రీ కె రాజయ్య

విశాలాంధ్ర

(గౌరి) పూజలు చేసి గంగతో కలిసి పోటండుకు తీసుకవస్తున్నట్లున్న ముచ్చటగొలిపే మధురఘట్టం ఇందలి కన్యల కట్టు బొట్టుల వలన అద్భుతమైన ఆంధ్ర సంస్కృతి ప్రస్ఫుటమగుచున్నది ఆంధ్రసంస్కృతి చిత్రణలో నీరిది అందెవేసిన చేయి ఇందలి వస్త్ర దేపనము, కేశా పాటవము శ్లాఘనీయములు మొత్తం ప్రదర్శనంలో ఒకటి రెండు ప్రాచ్య సాంప్రదాయ రీతి చిత్రములలో నిది యొకటన్నచో అతిశయోక్తి కాజాల దేమో! ఇట్టి చిత్రం న్యాయ నిర్ణేతల ప్రశంసలందుకొని గౌరవ పురస్కారం పొందింది

శ్రీ కొండవల్లి వేమగిరిరావుగారి నోరి చిత్రం "పంట" యనునది ప్రాచ్యపద్ధతిన నూత్న రీతిలో ప్రత్యేకముగా వరస సాంప్రదాయమును చెప్పుచున్నది. ఈ చిత్రము వారి శాంతి నిశీత జ్ఞానుభవమును చాటుచున్నది ఇది ఎక్కువ తైలవర్ణములలో చిత్రితమైంది ఇందు పైనాటుటకుండి పంట ధాన్యము యొక్క ఉపయోగములరకు చిత్రకారుడు తన అపూర్వ కళలమచే నోరి అమూల్యమైన అలంకరణ చిత్రరాజమును సృష్టించి ధన్యుడైనాడు.

శ్రీ పి తిరుమలరెడ్డిగారి రెండు చిత్రములు ప్రదర్శనమందలంకరింపబడినవి రెడ్డిగారు పాశ్చాత్యపద్ధతి రచనలో సిద్ధహస్తులు "వర్తకిత్రయం" "ఆట" అను తైలవర్ణ చిత్రముల